REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 12-6-59

# జమీన్‌రైతు

సంపుటి 31 ⁝ సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి ⁝ సంచిక 24

# రాజాజీ, రంగా అధ్వర్యాన క్రొత్తపార్టీ అవతరణ!

## ఈ మితవాద రాజకీయపక్షానికి 'స్వతంత్రపార్టీ' అని నామకరణం

### భారత రాజకీయ రంగంలో సంచలనం విదేశాలలో హర్షం

**ఈ క్రొత్త పక్షం—**

ప్రస్తుత ప్రభుత్వ అతివాదధోరణిని వ్యతిరేకిస్తున్నది. దాని సోషలిస్టు విధానాలకు కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సంఘటిత పరుస్తుంది. కాంగ్రెసుకు వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికతో వ్యవహరిస్తుంది. భూకమతాలమీద స్వేచ్ఛను, వ్యక్తిగత ఆస్తులమీద వ్యక్తిస్వామ్యాన్ని రక్షించడానికి కృషిచేస్తుంది. సాంఘిక సమతను, న్యాయాన్ని, ప్రభుత్వ నిర్బంధముతో కాక, గాంధీ సిద్ధాంతాలద్వారా సాధించేందుకు యత్నిస్తుంది.

నాగపూరు కాంగ్రెసు తీర్మానాల దృష్ట్యా కాంగ్రెసు వాదులతో ఏకీభవించలేక పోయినవారు, దేశమంతటా ప్రజాసేవకులుగా, [illegible]లుగా, రాజకీయ వేత్తలుగా నేటి కాంగ్రెసు నాయకులతో సమానమైన హోదాగలవారు దాదాపు ముప్పయిమంది ఇటీవల మద్రాసులో సమావేశమై కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఒక క్రొత్త రాజకీయ పక్షాన్ని రూపొందించారు.

ఈ సమావేశానికి రాజాజీ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆచార్య రంగా, మసాని, వి. పి. మీనన్, బెజవాడ రామచంద్రారెడ్డి, యం. రత్నస్వామి, ఖాసా సుబ్బరావు, పి. రాజగోపాలనాయుడు, యన్. వి. నాయుడు, దాదాభాయిఅమీన్, బి. పటేల్, కె. బి. జీనరాజ్ హెగ్డే ప్రభృతులు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానంపై శ్రీ జైప్రకాష్ నారాయణ్ కూడ సమావేశంలో పాల్గొనడం విశేషం.

ఈ సమావేశంలో, ఆచార్య రంగాగారిని నాయకత్వం వహించవలసినదిగా కోరుతూ, ఆగష్టు 1, 2 తేదీల్లో అహమ్మదాబాద్‌లో ఈ పార్టీ మహాసభ జరిపించుటకు వారిని సమావేశకర్తగాను, శ్రీయుతులు వి. పి. మీనన్, కె. బి. జీనరాజ్ హెగ్డే గార్లను కార్యదర్శులుగాను, శ్రీ బి. వి. నారాయణరెడ్డిగారిని కోశాధిపతిగాను ఎన్నుకున్నారు. ఈ పార్టీకి ఇప్పటికిప్పుడే 19, [illegible] రోడ్, [illegible]లో కార్యాలయంకూడ ఏర్పడింది.

వ్యవసాయంమీద ప్రధాని శ్రీ నెహ్రూ యిటీవల పలికిన అభిప్రాయాలు చాలమందికి భయాందోళనలు కల్గించినవి. వాటివల్ల దేశంలో వ్యక్తిస్వాతంత్ర్యం కూడుమాసిపోతుందని అనేకులు భావిస్తున్నారు. అట్టివారిలో ముఖ్యులు ఆచార్య రంగా, రాజాజీ గార్లు. వీరు నాగపూరు కాంగ్రెసు తీర్మానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారు. పరిశ్రమల్లో ప్రభుత్వరంగాన్ని ప్రవేశపెట్టడాన్ని మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వారిలో శ్రీ మసానీ ప్రభృతులు ముఖ్యులు. వీరేగాక వ్యక్తిగత ఆస్తులమీద వ్యక్తిస్వామ్యం కోరేవారూ మరికొందరున్నారు. ఆ తరగతికి చెందినవారే రత్నస్వామి, వి. పి. మీనన్ బోటి ప్రముఖులు. ఈ కోవకు చెందినవారే శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారునూ. వీరందరికీ క్రొత్తపార్టీ ఒక వేదిక అయింది. రాజాజీ ప్రోత్సాహంతో వీరందరూ క్రొత్త రాజకీయ పక్షాన్ని రూపొందించుకున్నారు. మహామేధావులు, [illegible] సంపన్నులు, భారత అగ్ర నాయకుల్లో ఒకరైన రాజాజీ నాయకత్వం లభించడం ఈ పార్టీ అదృష్టం. అంతేగాదు, శ్రీ జైప్రకాశ్ నారాయణ్ బోటి త్యాగ నేతల ఆశీర్వాదంకూడ యీ పార్టీకి లభ్యం కావడం గొప్ప విశేషం.

మొదట "కన్సర్వేటివ్" పార్టీగా అవతరించదలచిన రాజకీయ పక్షమే యీ క్రొత్త పార్టీ. "కన్సర్వేటివ్" అను పదజాలం యీ పార్టీ స్థాపకులలో కొందరికి యిష్టపడనందువల్లనే, యీ పార్టీకి "స్వతంత్రపక్షం" అనే క్రొత్త నామకరణం జరిగింది.

ఈ పార్టీ ఆశయాలు దాదాపు మితవాద దృక్పథంతో కూడివుండడం గమనార్హమైన విషయం. ప్రభుత్వాధికారాన్ని, కమ్మని మాటలతో నినాదాలతో, హస్తగతం చేసుకోవడం యీ పార్టీ లక్ష్యం ఆశయంగా పోవడం హర్షించదగిన విషయం. ప్రభుత్వ సోషలిస్టు కార్యక్రమాలను వ్యతిరేకించడం; వ్యక్తిగత ఆస్తులమీద, వ్యక్తిస్వామ్యం మీద ప్రభుత్వం సాగిస్తున్న దాడిని ఎదుర్కొని, వ్యక్తిస్వేచ్ఛను, వ్యక్తిగత భూకమతాల స్వేచ్ఛను కాపాడడం యీ పార్టీ ప్రధాన ఆశయాలు. సాంఘిక న్యాయం, [illegible] ము, ప్రభుత్వ నిర్బంధంద్వారా గాకుండా, మహాత్మాగాంధీ ప్రవచించి ప్రబోధించిన 'ధర్మకర్తృత్వ సిద్ధాంతం' మీదనే సాధించదలచుకొనడం కూడా ఈ క్రొత్తపార్టీ ముఖ్యాశయం. దేశంలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా విశాల ప్రాతిపదికపై ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలనేదికూడా యీ క్రొత్తపార్టీ ఆకాంక్ష.

పైన పేర్కొన్న ప్రధాన ఆశయాలతో, యీ పార్టీకి తక్షణ కార్యక్రమం రూపొందించబడింది. శ్రీ నెహ్రూని క్రిందికి దిగివచ్చి, ప్రజాభిప్రాయానికి తలయొగ్గేటట్లుగా చేయడానికి, ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం యీ క్రొత్త పార్టీ ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నది. ఈ విషయాన్నే యీ పార్టీ అవతరణ సందర్భంలో మద్రాసులో జరిగిన ఒక బహిరంగసభలో రాజాజీ స్పష్టంచేశారు.

ఈ క్రొత్తపార్టీ స్థాపన ఎవరికీ ఆశ్చర్యం కలిగించడంలేదు. కొంతకాలంగా మితవాద పక్షాన్ని స్థాపించాలనే కృషి జరుగుతుండిన విషయం అందరికీ తెలిసినదేగదా. అంతేగాకుండా, యీ క్రొత్తపార్టీ అవతరణవల్ల ఎవ్వరుగాని ఉలికిపడవలసిన అవసరంలేదుకూడ. తన రాజకీయాభిప్రాయాలను ప్రచారం చేసుకోవడానికీ, ఆ మేరకు పార్టీలను సంఘాలను ఏర్పరుచుకోవడానికి ప్రతి పౌరునికి స్వేచ్ఛకలదు. ప్రజాస్వామ్య సిద్ధాంతంయొక్క ముఖ్యాశయం అది. కాగా క్రొత్తపార్టీ అవతరణ

—కొరవ 12-వ పేజీలో

## క్రొత్త పార్టీ— కొందరి అభిప్రాయాలు

### ప్రధాని నెహ్రూ

ఈ క్రొత్తపక్షం అవతరణకు హర్షం వెలిబుచ్చారు. భారత రాజకీయాల్లో దీనివల్ల కొంత క్రొత్తదనం వస్తుందని, అన్నారు. అయితే ఈ పక్షంవల్ల కాంగ్రెసులో చీలికలు రావని, క్రొత్తపార్టీ [illegible] పార్టీకి కావలసింది ప్రజల ముందుంచేందుకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక అని వారు అన్నారు.

### జయప్రకాశ్ నారాయణ్

తన వ్యక్తిగత అభిప్రాయంగా చెప్తూంటూ జయప్రకాశ్ నారాయణ్ తాను మితవాది కాకపోయినా యీ క్రొత్త మితవాదపక్షం అవతరణకు జరుగుతున్న ప్రయత్నాలను తాను హర్షిస్తున్నామన్నారు. ప్రస్తుతం మనదేశం [illegible] బలమైన ప్రతిపక్షం అవసరమని నమ్మేవారిలో తాను ఒకరని, [illegible], [illegible] మధ్య దారిలో దేశాన్ని నడిపించే పక్షం అవసరమని అన్నారు.

### 'న్యూయార్క్ టైమ్స్'

అమెరికా వార్తాపత్రిక 'న్యూయార్క్ టైమ్స్' ఇలా వ్యాఖ్యానించింది.

కొరవ 12వ పేజీలో

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయుచున్నదా!

**ఆరోగ్య లేహ్యము**

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన పొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పొలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం. రుచి సువాసన కలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బి 2-0-0 * శాంపిల్ డబ్బి 0-6-0

అన్ని మందుల షాపులలో దొరకును.

బాబిలాస్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు

